క్లుప్తంగా

టీబీ ముక్త్ భారత్ అభియాన్



మాట్లాడుతున్న వైద్యులు

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం మెట్లచిట్టాపూర్‌లో మంగళవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామస్తులకు పలు విషయాల గురించి సూచనలిచ్చారు. మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి మాట్లాడుతూ క్షయ అనుమానితులను పరీక్షిస్తామని రోగ నిర్ధారణ అయితే ఉచితంగా మందులు, పోషణ భత్యం ప్రభుత్వం అందిస్తోందన్నారు.9 3 శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపినట్లు తెలిపారు. కార్యక్రమంలో అంజనేయులు, అఖిల, ప్రభావతి,అచ్యుత్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

కథలాపూర్: మండలంలోని దుంపేటలో త్రినేత్రి ఐ కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలోని మహిళలకు ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. కంటి సమస్యలున్న వారికి మందులు పంపిణీ చేశారు. 65 మందికి కంటి పరీక్షలు చేసి మందులు అందించామన్నారు. కార్యక్రమంలో నేత్ర వైద్యుడు మైస శ్రీధర్, సెర్ప్ ఏపీఎం నరహరి, సీసీ తెడ్డు అంజయ్య, నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఇబ్రహీంపట్నం: మండలాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిజామాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లిన తహసీల్దార్ ప్రసాద్‌ను డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్‌తో పాటు కార్యాలయ సిబ్బంది, రేషన్ డీలర్లు కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాత్రికేయులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను మండల తహసీల్దార్‌గా వచ్చి 23 నెలల పాటు పనిచేసానని, అందరూ చాలా సహకరించారని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ ఎంపీడీవో చంద్రశేఖర్, ఆర్ఐ లు రేవంత్‌రెడ్డి, రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

చెరువుకు మరమ్మతు చేయించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మెట్‌పల్లి: మండలంలోని వెల్లుల పెద్ద చెరువుకు మరమ్మతు చేయించాలని మత్స్య పారిశ్రామిక సంఘ సభ్యులు ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చెరువు ప్రధాన తూము,మినీ తూములు మరమ్మతు చేయించాలని అధికారులకు చెప్పినాపట్టించుకోవడంలేదని ఆరోపించారు. కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు హరికుమార్, సభ్యులు రాజయ్య,జలపతి, సత్తయ్య, పోచయ్య, రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

బేకరీల్లో తనిఖీ



తనిఖీ చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని పలు బేకరీల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. బేకరీల్లో విక్రయిస్తున్న బ్రెడ్స్, వివిధ రకాల వస్తువులను పరిశీలించారు. ప్రతి ఒక్క దానిపై మ్యానిఫ్యాక్చరింగ్ డేట్ ఉండాలని, లేనిచో చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష అన్నారు. పలు బేకరీల్లో శాంపిల్స్ సేకరించామని, ల్యాబ్‌కు పంపిస్తామన్నారు.

నిధులున్నా.. జాడలేని పనులు

- వర్షాకాలం బురదలో నడవాల్సిందే
- నిధులు మంజూరై 8 నెలలు
- టెండర్లు పూర్తయినా ప్రారంభం కాని పనులు



వర్షాకాలంలో రంగపేట గ్రామంలోకి వెళ్లే రోడ్డు పరిస్థితి (ఫైల్)

సారంగాపూర్: గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా.. పనులు మాత్రం ప్రారంభం కాలేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలకు ఈ వర్షాకాలంలోను తిప్పలు తప్పేలా లేవు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని వివిధ గ్రామాలకు వెళ్లే దారులు మట్టి రోడ్లు, కంకర రోడ్లు ఉన్నాయి. అవి పూర్తిగా గుంతలు, రాళ్లతో నిండిపోవడంతో వర్షాలకు ప్రజలు కనీసం నడవడం కష్టంగా మారింది. ప్రజల అవస్థలను గుర్తించిన ప్రభుత్వం తారురోడ్లుగా ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరీ చేసింది. ఈ పనులకు 2024 అక్టోబర్ పరిపాలన అనుమతులిచ్చింది. మరో 15 రోజుల్లో వర్షాకాలం ప్రారంభమతుండగా ఇప్పటికీ పనులు మాత్రం ప్రారంభం కాలేదు.

ఆర్అండ్‌బీ రోడ్డు నుండి రంగపేట గ్రామం

రంగపేట నుంచి వెళ్తున్న ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి రంగపేట గ్రామం మీదుగా 1.75 కిలోమీటర్ల పొడవుతో ఆలూరు రోడ్డు వరకు రూ.1.65 కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు ఇచ్చింది, ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. ఒడ్డెరకాలనీ గ్రామంలోకి వచ్చే 800 మీటర్ల మట్టి రోడ్డు రూ. 64 లక్షలు,

ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి అర్పపల్లి శ్మశానవాటిక మీదుగా పంటపొలాలకు వెళ్లే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా ఇప్పటికీ పనులు ప్రారంభం లేదు...

బట్టపల్లి శివారు గ్రామం మోహన్‌రావు పల్లె నుంచి వ్యవసాయ భూములకు వెళ్లే 2కిలోమీటర్ల రోడ్డు నిర్మాణంకు రూ. 31.94 లక్షలు, బీర్‌పూర్ మండలం మంగేళ గ్రామ శివారుల్లో నుండి 3.50 కిలోమీటర్ల దూరంలో ఉన్న రంగసాగర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 3.65 కోట్లు మంజూరై గతేడాది పరిపాలన అనుమతులు వచ్చినా పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా పనులు ప్రారంభించి రోడ్లు పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



ఒడ్డెరకాలనీ గ్రామంలోకి వెళ్లే దారి

పనులు ప్రారంభించాలి



రంగపేట గ్రామంలోకి వచ్చే రో డ్డు వర్షాకాలంలో బురదమయమవుతుంది. బురదరోడ్డులో ద్వి చక్రవాహనాలు అదుపు తప్పి వా హనదారులు కింద పడిపోయారు. గ్రామంలోకి వచ్చే ముందు వాగు దాటాలి. లోలెవల్ కాజ్‌వే తొలగించి కొత్తగా వ ంతెన నిర్మించి, తారురోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి..

– రామడుగు రవీందర్, రంగపేట

అధికారులు చొరవ చూపాలి



మంగేళ-రంగసాగర్ గ్రామాల మధ్య మట్టి రోడ్డు ఉంది. దీనిని తారు రోడ్డుగా మార్చడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అధికారులు చొరవ చూపి పనులు ప్రారంభిస్తే, రెండు గ్రామాల మధ్య సమస్య తీరుతుంది. వచ్చేది వర్షాకాలం కనీసం నడవలేని పరిస్థితి ఉంటుంది.

– బల్మూరి లక్ష్మణ్‌రావు, మంగేళ

టెండర్ ప్రక్రియ పూర్తి

పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయింది. పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్లకు ఇప్పటికే సూచన చేయడం జరిగింది. త్వరలో పనులు ప్రారంభించి, పనులను పూర్తి చేస్తాం.

– పీఆర్ ఏఈ రాజమల్లయ్య, సారంగాపూర్

ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ



మాట్లాడుతున్న ఎంఈవో నాగభూషణం



మాట్లాడుతున్న ఎంఈవో నరేశం

కోరుట్ల: పట్టణంలోని కల్లూర్ రోడ్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో మండలంలోని ఈఎల్ఎఫ్ఎల్ ఉపాధ్యాయులు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్‌పై 5 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఎంఈవో గంగుల నరేశం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్‌హెచ్‌ఎం కృష్ణమోహన్ రావు రిసోర్స్ పర్సన్లు సీఆర్‌పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: ఉపాధ్యాయలు విద్యార్థుల్లో మౌలిక భాషా, గణిత సామర్థ్యాలను పెంపొందించడానికి కృషి చేయాలని ఎంఈవో మధు అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయుల శిక్షణను ప్రారంబించారు.

మల్లాపూర్: మండలంలోని రాఘవపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 5 రోజుల వృత్యంతర శిక్షణ తరగతులను ఎంఈవో కేతిరి దామోదర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ ప్రతాప్, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సారంగాపూర్: ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవోలు బుగ్గారపు కిషోర్, సిరుప నాగభూషణం పేర్కొన్నారు. టీచర్లకు శిక్షణా తరగతులు ప్రారంభించారు.

శిక్షణను పరిశీలించిన జిల్లా పరిశీలకులు

కథలాపూర్: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో మండలంలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులను కరీంనగర్ డైట్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా పరిశీలకులు మొండయ్య, లెక్చరర్ మహేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

మామిడి మార్కెట్‌లో నిషేధిత హుక్కా

జగిత్యాలక్రైం: నిషేధిత హుక్కాను చల్‌గల్‌లోని మామిడి మార్కెట్‌లో ఇతర రాష్ట్రాలకు చెందిన కొంతమంది కూలీలు బహిరంగంగా సేవిస్తున్నారు. మార్కెట్‌లో కొద్దికాలంగా మామిడి కొనుగోళ్లు, లావాదేవీలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల నుంచి లారీ డ్రైవర్లు, కార్మికులు పెద్ద ఎత్తున వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నారు. వారిలో కొందరు హుక్కా సేవిస్తున్నారు.

'రాహుల్ వ్యాఖ్యలు నిరాధారం'

జగిత్యాలటౌన్: కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ వక్రీకరించిందని, దాడికి ముందే పాక్‌కు సమాచారం వెళ్లిందనే రాహుల్ గాంధీ వ్యాఖ్యలు నిరాధారమని భారత సురక్షా సమితి (భాసుస) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోమాట్లాడారు. జైశంకర్‌పై రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాసుస నాయకులు పుప్పాల సత్యనారాయణ, చిట్ల గంగాధర్, వేముల పోచమల్లు, బండారి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

హుండీ లెక్కింపు

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం వెల్లుల శివారులోని ఎల్లమ్మ తల్లి దేవాలయ హుండీని దేవాదాయ శాఖ అధికారులు మంగళవారం లెక్కించారు. వివిధ సేవా టికెట్ల ద్వారా రూ.76,850, హుండీల ద్వారా రూ.18,815,మిశ్రమ వెండి 45 గ్రాములు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి ఆర్నెళ్ల జైలు

జగిత్యాలజోన్:చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి ఆర్నెళ్ల జైలుశిక్ష విధిస్తూ జగిత్యాల మొదటి అదనపు జడ్జి శ్రీనిజ కోహిర్కర్ తీర్పు ఇచ్చారు. పిటిషనర్ తరపు న్యాయవాది పవన్‌కుమార్ కథనం ప్రకారం.. జగిత్యాలకు చెందిన కల్లూరి హరీష్‌కుమార్ వద్ద అతని మిత్రుడు, శంకులపల్లెకు చెందిన పడాల రవి అవసరాల రీత్యా 2018 ఆగస్టు 5న రూ.3.80 లక్షలు అప్పు తీసుకుని ప్రామిసరీ నోట్ రాసిచ్చాడు. మూడు నెలలకు వడ్డీ నగదుగా చెల్లించి.. మిగిలిన డబ్బులకు చెక్ ఇచ్చాడు. చెక్‌ను హరీష్‌కుమార్ తన ఖాతాలో జమ చేసేందుకు వెళ్లగా సరిపడా డబ్బులు లేక అధికారులు వాపస్ చేశారు. దీంతో హరీష్‌కుమార్ 2019లో కోర్టును ఆశ్రయించాడు. ఇరువైపులా వాదనలు విన్న జడ్జి చెల్లని చెక్కు ఇచ్చిన రవికి ఆర్నెళ్ల జైలు, రూ.5వేల జరిమానా విధించారు. అప్పుగా తీసుకున్న రూ 3.80 లక్షలు హరీష్‌కు చెల్లించాలని తీర్పు చెప్పారు.

ట్రస్మా అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడిగా మనోహర్ రెడ్డి

జగిత్యాలటౌన్: ట్రస్మా అడ్‌హక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా అన్నెడి మనోహర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ట్రస్మా ప్రతినిధులు తెలిపారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో అడ్‌హక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా అన్నెడి మనోహర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎల్‌వీఎస్ రామారావు, కోశాధికారిగా నాయని విద్యాసాగర్‌రావును నియమించారు.

మొక్కలకు గ్రీన్ షెడ్‌నెట్స్ ఏర్పాటు చేయాలి

సారంగాపూర్: మొక్కలు ఎండకుండా మరిన్ని గ్రీన్ షెడ్ నెట్స్‌ను ఏర్పాటు చేయాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ సూచించారు. మంగళవారం మండలంలోని అర్పపల్లిలో నర్సరీని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలిచ్చారు. నూతన నర్సరీని ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి జనార్ధన్‌రెడ్డి, ఫీల్డ్‌అసిస్టెంట్ సదానందం ఉన్నారు.

టీయూడబ్ల్యూజే హెచ్-143 నూతన కార్యవర్గం

మెట్‌పల్లి: టీయూడబ్ల్యూజే హెచ్-143 మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా లక్కం మల్లేశ్‌యాదవ్ ఎన్నికయ్యారు. మెట్‌పల్లి పట్టణంలో మంగళవారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంగోపాల్,ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు అంజుగౌడ్,కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పుల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బిజ్జారపు రఘునాథ్, కోశాధికారిగా దురిశెట్టి హరీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికై న సభ్యులను పలువురు సన్మానించారు.

రేపటి నుంచి రాజీవ్ యువవికాసం ఇంటర్వ్యూలు

కోరుట్ల రూరల్: రాజీవ్ యువవికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 22 నుంచి 27 తేదీ వరకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో రామకృష్ణా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 22 వ తేదీన ఎస్టీ కార్పొరేషన్, ఈబీసీ, మైనారిటీ, క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులకు, 23 ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ అభ్యర్థులకు, 24, 27 తేదీల్లో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బీసీ అభ్యర్థులకు ఉదయం 10 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు.సంబంధిత పత్రాలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

మత ప్రచారం అడ్డగింత

సారంగాపూర్: మండలంలోని లచ్చక్కపేటలో స్కూల్ అడ్మిషన్ల పేరుతో గ్రామంలోకి వచ్చిన వారిని గ్రామస్తులు మంగళవారం తిప్పి పంపారు. లచ్చక్కపేట స్కూల్‌లో అడ్మిషన్లు తీసుకోవాలని కోరుతూ వ్యానుకు భారీ ఎల్ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేసి, మత ప్రచారం నిర్వహించడంతో అనుమానం వచ్చిన గ్రామస్తులు వారిని అడ్డగించి, స్కూల్ పేరు ఆంధ్రా ప్రాంతానికి చెందినదని, ఇక్కడ అడ్మిషన్ల పేరుతో మత ప్రచారం చేస్తున్నారా అంటు నిలదీశారు. దీనితో వచ్చిన వారు తిరిగి వెళ్లిపోయారు.



మెట్‌పల్లి: పట్టణ శివారులో ఉన్న ప్రకృతి వనంలో నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి. అసలే ఎండాకాలం.. అందులోనూ కొన్ని రోజులుగా వాటికి మున్సిపల్ సిబ్బంది నీటిని అందించడం లేదు. దీంతో కొంతకాలం క్రితం వరకు పచ్చగా ఉన్న మొక్కలన్నీ ఎక్కడికక్కడ ఎండిపోతున్నాయి. ఇప్పటికైనా మొక్కలను సంరక్షించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
మల్లేశం, భగీరథ ఏఈ సెల్ నం: 7995660381

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

క్రీడలతో స్నేహభావం పెంపు

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాలటౌన్: క్రీడలతో స్నేహభావంతో పాటు మానసిక శారీరక ధృడత్వం పెంపొందుతుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో జగిత్యాల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-19 సెలెక్షన్స్ సమ్మర్ క్యాంపును మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో ప్రతిభ చాటడం ద్వారా భవిష్యత్‌లో అనేక అవకాశాలు లభిస్తాయని తెలిపారు. క్రీడాకారులకు అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ రిజర్వేషన్లు ఉంటాయన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం, నాయకులు ఒల్లం మల్లేశం, చుక్క నవీన్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ డైరెక్టర్ జలపతి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఇన్‌చార్జి తహసీల్దార్

జగిత్యాలరూరల్: రాయికల్ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన గణేశ్ మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.

28న ఉచిత క్యాన్సర్ శిబిరం

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని ఐఎంఏ భవన్‌లో ఈనెల 28న ఐఎంఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో కిమ్స్ ఆస్పత్రి వైద్యులతో నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ శిబిరం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు హేమంత్, కార్యదర్శులు శ్రీనివాస్, సుధీర్ పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సత్యం

మల్యాల: రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 38 మంది లబ్ధిదారులకు మంగళవారం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళల సాధికారితక కోసం కృషి చేస్తున్నారని, ఉచిత బస్సు ప్రయాణం , రూ.500లకే సిలిండర్ అందిస్తూ, మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు అందించారన్నారు. రైతులకు బోనస్, పేదలకు సన్న బియ్యం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునీందర్, ఆర్ఐ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి, బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్ రెడ్డి, దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, ముత్యం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధం'

ధర్మపురి: ధర్మపురిలో చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధమని కాంగ్రెస్ నాయకులు ఎస్ దినేశ్, వేముల రాజు అన్నారు. ధర్మపురిలో మంగళవారం మాట్లాడారు. ఇటీవల కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. తాగునీటి విషయంలో బీఆర్ఎస్ నాయకులకు మిషన్ భగీరథ కాంట్రాక్టర్లకు మధ్య సఖ్యత లేక ప్రాంత ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. ప్రజల నుంచి సానుభూతిని పొందడం కోసమే కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్, సీపతి సత్యనారాయణ, నాగలక్ష్మి, గణేష్ తదితరులున్నారు.

ముంబయి బస్సుకు స్వాగతం

కథలాపూర్: వేములవాడ- ముంబాయి వెళ్లే ఆర్టీసీ బస్సును కథలాపూర్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం ముంబాయి వెళ్లినవారు అధికంగా ఉన్నారని, వారి కోసమే వేములవాడ- ముంబాయి బస్సు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పులి శిరీషా, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

బస్సు ప్రారంభం పట్ల హర్షం

కోరుట్ల: వేములవాడ నుంచి కోరుట్ల, మెట్‌పల్లి మీదుగా ముంబాయి బస్సు ప్రారంభం పట్ల టీపీసీసీ కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా తిరంగా యాత్ర

జగిత్యాలటౌన్: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తిచేసిన భారత సాయుధ దళాలకు గౌరవ సూచకంగా సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో తిరంగా యాత్ర నిర్వహించారు. త్రివిధ దళాల ధైర్య సాహసాలను స్మరిస్తూ జాతీయ పతకాలతో తహసీల్ చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్, రాం బజార్ టవర్ సర్కిల్ మీదుగా యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరిబాబు, కన్నం అంజయ్య, ఓరుగంటి చంద్రశేఖర్, దశరథరెడ్డి, గంగాధర్, సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఘనంగా ఎల్లమ్మ బోనాలు

కోరుట్ల రూరల్: మండలంలోని మోహన్‌రావుపేటలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పట్నాలు వేశారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి రేణుకా ఎల్లమ్మకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.



హనుమాన్ శోభాయాత్ర

పెగడపల్లి: మండలంలోని రాజరాంపల్లిలో మంగళవారం హన్మాన్ భక్తులు శోభాయాత్ర చేపట్టారు. గ్రామంలో పలు వీధుల మీదుగా నిర్వహించిన శోభాయాత్రలో స్థానికులు, దీక్షాపరులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. రామలక్ష్మణ జానకీ-జైబోలో హన్మాన్‌కీ అంటూ నినదిస్తూ ర్యాలీ చేపట్టారు. మాజీ ఉప సర్పంచ్ రాజశేఖర్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.